
మంగళవారం 24, డిసెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

## టూరిజంలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం

- ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ ఉద్ఘాటన
- బోర్డు సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం

8

## ఇచ్చిన మాటకోసం..!



- బీసీ సంక్షేమంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రత్యేక రక్షణ చట్టంపై విస్తృత కసరత్తు
- 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పోరాటం
- నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం కోటా
- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన
- బాలికల హాస్టళ్ల మరమ్మతులకు సీఎం ఆదేశం
- పింఛన్ల తనిఖీ లబ్దిదారుల మంచికే..
- 104 హాస్టళ్లలో ఎన్ఆర్ శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు

3




## క్రిస్మస్.. ప్రపంచ పండుగ

- సేవ, కరుణ, ప్రేమకు క్రిస్టియానిటీ ప్రతీక
- మైనారిటీల భద్రత, సంక్షేమానికి అండగా ఉంటా
- గుంటూరులోని క్రిస్టియన్ భవనాన్ని పూర్తిచేస్తాం
- సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు హామీ

2

### టీడీపీ కార్యకర్త, ఎన్టీఆర్ అభిమానికి అనారోగ్యం..

## అండగా ఉంటాం: మంత్రి లోకేష్

- తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న మల్లికార్జునరెడ్డి
- సాయం అందించాలని ఎక్స్ ద్వారా పార్టీ నేతల విజ్ఞప్తి
- అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి లోకేష్ భరోసా
- లోకేష్ సూచనతో రంగంలోకి మంత్రి నారాయణ

6



## ధన్యవాదాలు లోకేష్ అన్నా..!

- మంత్రి లోకేష్ మంచి మనసుకు నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల కృతజ్ఞతలు
- మీ ఆదరాభిమానాలు జీవితంలో మర్చిపోలేం
- అనారోగ్యానికి గురైన విద్యార్థిని ప్రాణం నిలబెట్టిన మంత్రి
- మంత్రి సాయానికి ఎక్స్ ద్వారా పలువురి ధన్యవాదాలు

4



## కొత్త ఏడాదిలో టిడ్కో ఇళ్లు

- జూన్‌నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి
- నిరర్థక ఇళ్ల పూర్తికి రూ.102 కోట్ల నిధులు
- రూ.2,723 కోట్లతో అమరావతి లేఅవుట్ల రోడ్ల నిర్మాణం
- రాజధాని అభివృద్ధికి ఇప్పటి వరకూ రూ.47,288 కోట్ల ఆమోదం
- మూడేళ్లలో రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి
- వ్యయభారం ప్రజలపై ఉండదు
- రాష్ట్రంలోని 26 జిల్లాల సమానాభివృద్ధికి ప్రణాళిక
- సీఎం అధ్యక్షతన సీఆర్డీఏ 44వ సమావేశం
- వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

4

## తప్పు చేయకపోతే తప్పించుకు తిరగడం దేనికి?



- పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం
- బియ్యం మాయం చేసి డబ్బులు కడితే నేరం మాఫీ అవుతుందా
- అవినీతి మొత్తం బట్టబయలు చేస్తాం
- మరోసారి నోటీసులు ఇస్తాం: ఎస్పీ

8

## జగన్ అండ్ కో కుంభకోణాల వల్లే విద్యుత్ భారం

- విజయసాయి వియ్యంకుడి లబ్ధికోసమే ట్రూఅప్ చార్జీలు
- నాసిరకం బొగ్గును జెన్కోకు అంటగట్టి నష్టం చేకూర్చారు
- అరబిందో దందాను బయటపెట్టి వాటిని రాబట్టాలి
- 104, 108 అంబులెన్సుల్లో కుంభకోణాలను బయటపెట్టాలి
- విజయసాయి దొంగల ముఠాపై సమగ్ర విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి

7



## అమరావతిపై మళ్లీ అదే విషం!

- రాష్ట్రమంతటా అభివృద్ధి వెలుగులు.. కనిపించని కబోధులు
- స్వయంప్రకటిత మేధావుల పేరిట రోత పత్రికలో చెత్త కథనాలు
- ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు
- రుణం ఇవ్వొందంటూ ప్రపంచ బ్యాంకుకు తప్పుడు ఫిర్యాదులు
- పాతాళానికి పడిపోయినా తీరు మారని వైసీపీ కాలకేయులు
- ఆ పార్టీ డీఎన్ఎలోనే ఫేక్ రాజకీయం, విష ప్రచారం

5

## పేదల భూములపై బొత్స డ్రైవర్ కన్ను

- ఆన్‌లైన్‌లో పేర్లు మార్చి బెదిరిస్తున్నాడు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి ఫిర్యాదు
- అక్రమ మైనింగ్, దొంగ బిల్లులపైనా వినతిపత్రాలు
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ దువ్వారపు, సోమిశెట్టి

7

చైతన్యరథం


# క్రిస్మస్.. ప్రపంచ పండుగ






అమరావతి (చైతన్య రథం): ప్రపంచమంతా పెద్దఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏసుప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండుగు జరుపుకుంటారని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు ముఖ్యమంత్రి తినిపించారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

- సేవ, కరుణ, ప్రేమకు క్రిస్టియానిటీ ప్రతీక
- మైనారిటీల భద్రత, సంక్షేమానికి అండగా ఉంటా
- గుంటూరులోని క్రిస్టియన్ భవనాన్ని పూర్తిచేస్తాం
- సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు హామీ



### ప్రభువు త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలి

ప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రిస్టియానిటీ. స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఏసుప్రభువు స్ఫూర్తితో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి క్రిస్టియన్స్ మంచి చదువులు అందించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సేవలందించారు. పశువుల పాకలో పుట్టి, గొర్రెల కాపరిగా పెరిగి నిరాడంబరతను ప్రభువు చాటుకున్నారు. నమ్మినవారి కోసం బలిదానానికి కూడా వెనుకాడని క్రీస్తు గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. ఎల్లప్పుడూ ప్రభువు త్యాగాన్ని స్మరించుకుని శాంతిమార్గాన్ని అనుసరించి ప్రేమతత్వాన్ని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

### సంక్షేమం, భద్రతకు అండగా ఉంటాం

సమైక్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకలు జిల్లాల్లో కూడా చేయాలని ఆదేశాలు ఇచ్చాం. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, భద్రతకు ఎప్పుడూ అండగా ఉంటాము. సమైక్య రాష్ట్రంలో చర్చిపై దాడి జరిగితే నేను స్వయంగా వెళ్లి విచారణ చేశాను. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నియంత్రించాము. రాష్ట్ర విభజన తర్వాత కూడా క్రిస్టియన్ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించామని అన్నారు. సేవా కార్యక్రమాలు చేసే ఒక్కో సంస్థకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశాం. గుంటూరులో క్రిస్టియన్ భవనానికి 2 ఎకరాలు కేటాయించి రూ.10 కోట్ల నిధులు కేటాయించాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి క్రిస్టియన్‌లకు అంకితం చేస్తాం. విజయవాడలోని సీఎస్ఐ సెయింట్ బాసిలికా చర్చికి రూ.1.5 కోట్లు ఇచ్చాం. క్రైస్తవ స్మశానవాటికల కోసం నిధులు మంజూరు చేశాం. ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా అండగా నిలుస్తాం. జెరూసలెం వెళ్లే వారికి మొట్టమొదటిసారి ఆర్థిక సాయం అందించే విధానానికి శ్రీకారం చుట్టాం. క్రైస్తవ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు అందించడంతోపాటు ట్యూషన్ ఫీజులు రీయింబర్స్ చేశాం. కానీ క్రిస్టియన్ సంస్థలు ప్రారంభించిన ఎయిడెడ్ విద్యా సంస్థలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఎన్టీఆర్ కూడా గుంటూరు ఏసీ కాలేజీలోనే చదువుకున్నారు. పేదలపట్ల, ధర్మాన్ని నమ్మిన వారిపట్ల దేవుడు ఎల్లప్పుడూ ఉంటారని చంద్రబాబు అన్నారు.

### క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు

రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నాయి. వారసత్వ అప్పులు వెంటాడుతున్నాయి. గతంలో మూడుసార్లు సీఎంగా చేసినా ఇంత కష్టమనిపించ లేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులు బయటపడుతున్నాయి. అయినా పట్టుదలతో పోరాడుతున్నాం. మీరు నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చుతాను. క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తాం. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తాం. నేను ఎప్పుడూ పేదల పక్షపాతిగానే ఉంటాను. పేదరికం లేని సమాజం కోసం ఆలోచిస్తున్నాను. స్వర్ణాంధ్ర విజన్ 2047లో మొదటి అంశం పేదరిక నిర్మూలన గురించి పొందుపరిచాం. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కలిసి పనిచేద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.










చైతన్యరథం

# ఇచ్చిన మాటకోసం..!

## బీసీ సంక్షేమంపై సీఎం చంద్రబాబు సమీక్ష

- ప్రత్యేక రక్షణ చట్టంపై విస్తృత కసరత్తు
- 34శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పోరాటం
- నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం కోటా
- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన
- బాలికల హాస్టళ్ల మరమ్మతులకు సీఎం ఆదేశం
- పింఛన్ల తనిఖీ లబ్దిదారుల మంచికే..
- 104 హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు



అమరావతి (చైతన్య రథం): బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిపెట్టారు. అందరికీ పథకాలు అందిస్తూనే.. బీసీలకు ప్రత్యేకంగా లబ్ధి కలిగించేలా పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. బీసీల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత... సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. ం

అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని... దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి... న్యాయపరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.

### సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన

బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా సీఎం సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బీసీ విద్యార్థుల హాస్టళ్లున్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అద్దె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి. వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకుగాను ప్రభుత్వం బడ్జెట్ లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. 13 బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్‌లైన్ తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్‌కు ఏటా 100మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో 5ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డీపీఆర్ సిద్ధంకాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 2014-19 మధ్య విదేశాల్లో చదువుకున్న బీసీ విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 2024-25 బడ్జెట్‌లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బీసీ భవనాల నిర్మాణాలకు 2016-17లో నాటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బీసీ నేతలు కోరుతున్నట్టు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మూడు బీసీ భవనాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని చెప్పారు. బీసీల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బడ్జెట్‌లో రూ.896.79 కోట్లు కేటాయిచింది. రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదేవిధంగా గత తెలుగుదేశం హయాంలో 13జిల్లాల్లో కాపు భవన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కో భవనానికి రూ.2 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. అయితే వీటిలో 4 భవనాల నిర్మాణం ప్రారంభం కాగా గత ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. నిలిచిపోయిన 4 కాపు భవనాలను కూడా పూర్తి చేసేందుకు అవసరమైన రూ.5.40 కోట్ల విడుదలకు సీఎం అంగీకారం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మిణ్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించగా.... ప్రతి సామాజిక వర్గానికి ఇలా కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నతస్థానంలో ఉన్నవాళ్లు తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని... ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సీఎం సూచించారు.

### ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లు

రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు. త్వరలోనే ఈ సెంటర్లను ప్రభుత్వం బీసీ విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురానుంది.

### సామాజిక పింఛన్ల తనిఖీ జరపండి..

సమీక్షలో సామాజిక పింఛన్ల పంపిణీ అంశంపైనా చర్చ జరిగింది. రాష్ట్రంలో దివ్యాంగులకు ఇచ్చే పింఛన్లలో అనేకమంది అనర్హులు ఉన్నారని చర్చ జరిగింది. ఎమ్మెల్యేలతో పాటు..అధికారుల నివేదికల్లో కూడా ఇదే అంశం స్పష్టం అవుతోంది. దీంతో పింఛన్ల తనిఖీ చేపట్టారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.... అర్హులందరికీ పింఛన్లు, పథకాలు అందాలన్నది తమ ఉద్దేశమని... ఇదే సమయంలో అనర్హులకు ఫింఛన్లు ఇవ్వడం సరికాదన్నారు. ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అనే విషయం తేలాలంటే నిర్దిష్టమైన నిబంధనలు అమలవ్వాలన్నారు. అనర్హులను తొలగించేందుకు పూర్తిస్థాయిలో పింఛన్ల తనిఖీ చేపట్టాలన్నారు. పింఛన్ల తనిఖీ కార్యక్రమాన్ని కొందరు పింఛన్ల తొలగింపు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని... దీనిపై అర్హులైన వారు ఆందోళన పడాల్సిన పనిలేదని సీఎం భరోసా ఇచ్చారు. అర్హులకే సాయమనేది తమ విధానమని సీఎం చెప్పారు. మూడునెలల్లో దివ్యాంగుల పింఛన్లపై తనిఖీలు పూర్తి చెయ్యాలని... తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చే డాక్టర్లు, అధికారులు, సిబ్బందిపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఒకసారి తప్పుడు సర్టిఫికెట్ ఇస్తే... ఎప్పటికైనా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రూ.15,000 పెన్షన్ తీసుకుంటున్న 24 వేల మంది ఇంటికెళ్లి పరిశీలించాలని.. వారు ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం సూచించారు. తప్పుడు సర్టిఫికెట్లతో ప్రభుత్వాన్ని మోసం చేస్తే సహించేది లేదన్నారు. సమీక్షలో మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, సవిత, అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన యూటీఫ్ నేతలు

### స్వర్ణోత్సవాలకు హాజరవ్వాలంటూ పిలుపు



అమరావతి(చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేతలు వెలగపూడి సచివాలయంలో సోమవారం కలిశారు. జనవరి 5నుంచి 8 వరకు నాలుగు రోజులపాటు కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవాలకు హాజరవ్వాలని సంఘం అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, ప్రచురణ కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతురావు కోరారు. 5వ తేదీ నుంచి జరిగే మహాసభలను ప్రారంభించాలని సీఎం చంద్రబాబును కోరారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఇటీవల ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో విజయం సాధించిన బొర్రా గోపీమూర్తిని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, యూటీఎఫ్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో టిడ్కో ఇళ్లు

- జూన్‌నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి
- నిరర్థక ఇళ్ల పూర్తికి రూ.102 కోట్ల నిధులు
- రూ.2,723 కోట్లతో అమరావతి లేఅవుట్ల రోడ్ల నిర్మాణం
- రాజధాని అభివృద్ధికి ఇప్పటి వరకూ రూ.47,288 కోట్ల ఆమోదం
- మూడేళ్లలో రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి
- రాజధాని నిర్మాణ వ్యయభారం ప్రజలపై ఉండదు
- రాష్ట్రంలోని 26 జిల్లాల సమానాభివృద్ధికి ప్రణాళిక
- సీఎం అధ్యక్షతన 44వ సీఆర్డీఏ సమావేశం
- సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ



అమరావతి (చైతన్య రథం): వచ్చేఏడాది జూన్ 12 నాటికి 1.18లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేసి, ప్రారంభిస్తా మని రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 44వ సీఆర్డిఏ భేటీ జరిగిందన్నారు. సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సంబం ధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే బ్యాంకు రుణాలు తీసుకుని నాన్ పెర్ఫార్మింగ్ ఎస్సెట్స్‌గా మిగిలి పోయిన టిడ్కో గృహాలను పూర్తి చేయడానికి రూ.102కోట్లు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు. 2014-19 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వంచే 7,01,481 టిడ్కో ఇళ్లను మంజూరు చేయించి, వాటిలో 5.00 లక్షల గృహాలకు పరిపాలనాపరమైన అనుమతులను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 4,54,706 గృహాలను గ్రౌండ్ చేయడం జరిగింది. అందులో 2019 నాటికి 3,13,832 గృహ నిర్మాణాలను ప్రారంభించడం జరిగింది. ప్రతి యూనిట్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మొత్తం రూ.3.90 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించగా, అందులో రూ.1.9 లక్షలు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేలా నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా లబ్దిదారుని వాటగా చెల్లించాల్సిన సొమ్మును బ్యాంకు రుణంగా ఇప్పించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ ప్రక్రియను అంతా గందరగోళం చేశారన్నారు. తమ ప్రభుత్వం టెండర్లు పిలిచి నిర్మాణానికి చేపట్టిన 4,54,706 గృహాలలో కేవలం 2,61,640 గృహాలను మాత్రమే గత ప్రభుత్వం చేపట్టి మిగిలిన వాటిని రద్దు చేయడం జరిగిందన్నారు. ఆ చేపట్టిన గృహాలను కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. ఈ గృహాలలో దాదాపు 77 వేల గృహాలను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందన్నారు. లబ్దిదారులకు మంజూరు చేసిన గృహాలపై గత ప్రభుత్వం బ్యాంకు ఋణాలు తీసుకుని, సొమ్మును డైవర్టు చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ఆయా గృహాలు నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్లుగా మిగిలిపోయాయన్నారు. ఈ సమస్య నుండి బయటపడాలంటే రూ.102 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఆ సొమ్మును ప్రభుత్వం చెల్లించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. వీటిలో దాదాపు 1.18 లక్షల గృహ నిర్మాణాలను వచ్చే ఏడాది జూన్ 12 కల్లా పూర్తిచేసి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

### రూ.2,723 కోట్లతో అమరావతి జోన్ - 7,10 లే అవుట్ల రోడ్ల నిర్మాణం

రాష్ట్ర రాజధాని అమరావతి జోన్-7 మరియు 10 లే అవుట్ల రోడ్ల నిర్మాణ పనులను రూ.2,723 కోట్లతో చేపట్టేందుకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని అమరావతి




అభివృద్ధికై ఇప్పటి వరకూ రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపిందన్నారు. మిగిలిన అభివృద్ధి పనుల్లో కొన్నింటికి ఈ నెలాఖరు లోపు, మిగిలిన వాటికి వచ్చేనెలలోపు ఆమోదం తెలిపి.. వచ్చే నెల 15లోగా అన్ని పనులకు టెండర్లు పిలిసి పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

### అమరావతి అభివృద్ధి వ్యయాన్ని ప్రజలపై మోపం

ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా ఒక రాజధాని తప్పని సరిగా ఉంటుందని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి పర్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి అయ్యే వ్యయయ భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. పూలింగ్ ద్వారా రైతుల నుండి సేకరించిన భూములు అమ్మగా వచ్చే సొమ్ముతోనే అమరావతి అభివృద్ధికై తీసుకున్న రుణాలు తీర్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఈ విషయంలో ఎటువంట అపోహలకు తావులేదని, ఎవరు ఎటువంటి వివర్శలు చేసినా ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు.

రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానంగా అభివృద్ధి పర్చేందుకు 2014-19 మధ్య కాలంలోనే తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర పునర్విభజనలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన పలు కేంద్ర సంస్థలను సమానంగా అన్ని జిల్లాలకు కేటాయించడం జరిగిందన్నారు. విజయనగరం జిల్లాకు గిరిజన వర్శిటీని, విశాఖ జిల్లాకు ఐఐఎం, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అనర్జీని, కాకినాడకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్‌ను, తాడేపల్లిగూడానికి నిట్, మంగళగిరికి ఎయిమ్స్, విజయవాడకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, తిరుపతికి ఐఐటీ, ఐజర్‌లను, కర్నూలుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్, మ్యాన్యుఫాక్చరింగ్ సంస్థను, అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించడం జరిగిందన్నారు. ఇదే విధంగా విశాఖపట్నంలో టీసీఎస్, గుగూల్‌వంటి సంస్థలతోపాటు గత ప్రభుత్వం తరమేసిన లూలూ గ్రూప్‌ను మళ్లీ వెనక్కు తీసుకువస్తున్నామన్నారు. కర్నూలులో 350 ఎకరాల్లో డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు, రాయలసీమ జిల్లాల్లో మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తామన్నారు. అవకాశం ఉన్నచోటల్లా పోర్టులను అభివృద్ధి పర్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పోర్టులు అభివృద్ధి అయ్యే ప్రతి చోటా అమరావతి తరహాలో ల్యాండ్ పూలింగ్ ద్వారా శాటిలైట్ సిటీలను అభివృద్ధి పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

# ధన్యవాదాలు లోకేష్ అన్నా..!

- మంత్రి లోకేష్ మంచి మనసుకు నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల కృతజ్ఞతలు
- మీ ఆదరాభిమానాలు జీవితంలో మర్చిపోలేం
- అనారోగ్యానికి గురైన విద్యార్థిని ప్రాణం నిలబెట్టిన మంత్రి లోకేష్
- మంత్రి సాయానికి ఎక్స్ ద్వారా పలువురి ధన్యవాదాలు

అమరావతి (చైతన్యరథం): మెదడు సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరిన నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ప్రాణం నిలబెట్టిన మంత్రి నారా లోకేష్‌కు సోషల్ మీడియా వేదికగా పలువురు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుకుగా ఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిలబెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థిని పద్మజ సహా పలువురు ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు.

గతంలో నూజివీడు ట్రిపుల్ ఐటీలో నాసిరకం భోజనంపై తక్షణమే స్పందించి, విద్యార్థులకు మంచి భోజనం అందేలా మంత్రి లోకేష్ చర్యలు తీసుకున్నారని.. నేడు అదే విశ్వవిద్యాలయంలో చదువుతున్న అనూష ప్రాణాపాయ స్థితిలో ఉందనే విషయం తెలియగానే ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారని వ్యాఖ్యానించారు. మీరు చేసే ప్రతి పని మాలో ధైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపుతోందన్నారు. మాకు అన్నగా అండగా నిలుస్తున్నారని, కోరిన వెంటనే ప్రతిసారి సాయం చేస్తున్నారని, మీరు చేసిన సాయానికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.



టీడీపీ కార్యకర్త, ఎన్టీఆర్ అభిమానికి అనారోగ్యం..

## అండగా ఉంటాం: మంత్రి లోకేష్

- తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న మల్లికార్జునరెడ్డి
- సాయం అందించాలని ఎక్స్ ద్వారా పార్టీ నేతల విజ్ఞప్తి
- అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి లోకేష్ భరోసా
- లోకేష్ సూచనతో రంగంలోకి మంత్రి నారాయణ




అమరావతి (చైతన్యరథం): తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీడీపీ కార్యకర్త, ఎన్టీఆర్ అభిమాని అయిన మల్లికార్జునరెడ్డికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. నెల్లూరు పట్టణానికి చెందిన కె.మల్లికార్జునరెడ్డి నారా లోకేష్ సేవా సమితి పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారు. ఎన్టీఆర్ అభిమాని అయిన మల్లికార్జునరెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా ఉన్నారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏడాది క్రితం పక్షవాతం కూడా రావడంతో పరిస్థితి విషమించింది. చికిత్స తీసుకుని కోలుకున్నారు. నెలక్రితం తిరిగి పక్షవాతం రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించారు. ఆపరేషన్ చేసి వైద్యులు ఒక కాలును తొలగించారు. మరోకాలు పక్షవాతానికి గురికావడంతో నడవలేని పరిస్థితిలో ఇబ్బంది పడుతున్నారు. మల్లికార్జునరెడ్డి దుస్థితిని పార్టీ నాయకులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ సూచనతో పురపాలక శాఖ మంత్రి నారాయణ వీడియో కాల్ ద్వారా మల్లికార్జునరెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని, అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో స్వయంగా కలుస్తానని భరోసా ఇచ్చారు. సాయం కోరిన వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ కు మల్లికార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పలు తరాలకు స్ఫూర్తి శ్యామ్ బెనెగల్

- దిగ్గజ దర్శకుడి మృతికి మంత్రి లోకేష్ సంతాపం




అమరావతి (చైతన్యరథం): భారతీయ సమాంతర సినిమా మార్గ దర్శకుడు, దిగ్గజ సినీ దర్శకుడు శ్యామ్ బెనెగల్ మృతి పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. ఆయన ఇక లేరనే వార్త తనకు ఎంతో బాధ కలిగించిందన్నారు. ఆయన సృష్టించిన దృశ్య కావ్యాలు మన సమాజంలోని వాస్తవికతను ప్రతిబింబించడమే కాకుండా పలు తరాలకు స్ఫూర్తి నిచ్చాయన్నారు. పాల ఉత్పత్తిదారుల సహకార ఉద్యమ కారుడు వర్గీస్ కురియన్ శ్వేత విప్లవం ప్రేరణతో శ్యామ్ బెనగల్ రూపొందించిన మంథన్ సినిమాను తాను హెరిటేజ్‌లో పనిచేస్తున్న సమయంలో చూశానని మంత్రి లోకేష్ గుర్తు చేసుకున్నారు. బెనెగల్ వారసత్వం భారతీయ సినిమాపై ప్రభావం చూపుతూనే ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.

## పెట్టుబడులు, ఉపాధి కల్పన యూనిట్లపై సమీక్ష

- జిల్లా స్థాయిలో పురగతిపై కలెక్టర్లు పర్యవేక్షించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్
- ప్రతిపాదనలను ఎస్ఐపీసీకి సిఫార్సు చేయాలని నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) సమావేశం సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ కంపెనీలు, సంస్థల నుంచి వచ్చిన ప్రతిపాదనలపై ఈ కమిటీ చర్చించి తదుపరి ఆమోదం నిమిత్తం ఎస్ఐపీబీకి సిఫార్సు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా నీరబ్‌కుమార్ ప్రసాద్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ అంశంపై అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా పెద్దఎత్తున పెట్టుబడులు,ఉపాధికల్పనా యూనిట్లను పర్యవేక్షించాలని ఆయా శాఖలను ఆదేశించారు. జిల్లా స్థాయిలో సంబంధిత శాఖాధిపతి సహాయంతో జీఎం డీఐసీ,రాష్ట్రస్థాయిలో శాఖాధిపతులు యూనిట్ల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. 2 వేల మందికి ఉపాధికల్పించే యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి టీసీఎస్ చేసిన ప్రతిపాదనకు ఎస్ఐపీబీకి సిఫార్సు చేసింది. రూ.65వేల కోట్లతో వివిధ జిల్లాల్లో 500యూనిట్ల ఏర్పాటుకు రిలయన్స్ చేసిన ప్రతిపాదనకు కూడా ఎస్ఐపీబీకి సిఫార్సు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఆశాఖ డైరెక్టర్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ అభిషిక్త్ కిశోర్, ఏపీ ఈడీబీ సీఈవో సాయి కాంత్‌వర్మ,ఏపీ మారిటైంబోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య,పరిశ్రమలశాఖ జేడీ రామలింగేశ్వరరాజు తదితరులు పాల్గొనగా రెవెన్యూ, ఇంధన శాఖల ప్రత్యేక ప్రధానకార్యదర్శులు ఆర్.పి.సిసోడియా, కె.విజయానంద్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాజ్, చీఫ్ కమిషనర్ స్టేట్ టాక్సెస్‌బాబు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# క్రీడాకారుల భవిష్యత్తే ప్రభుత్వానికి ముఖ్యం

- అంతర్జాతీయ పోటీల్లో ఏపీ క్రీడాకారులు రాణించాలి
- ఆ దిశగా శాప్, క్రీడా అసోసియేషన్ల సమన్వయం
- అధికారులకు శాప్ చైర్మన్ రవినాయుడు దిశానిర్దేశం



విజయవాడ(చైతన్యరథం): క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో అధికారులకు, కోచ్‌లకు క్రీడారంగంలో అమలుచేయాల్సిన అంశాలపై సోమవారం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు రాణించే దిశగా, పతకాలు సాధించి ఏపీని ముందంజలో ఉంచేలా ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులకు కల్పించే వసతులు, సౌకర్యాలపైనే వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, క్రీడాకారులు రాణింపుతోనే దేశ కీర్తిప్రతిష్టలు ఇనుమడిస్తాయన్నారు. వచ్చే జనవరి 25నుంచి ఫిబ్రవరి 17వరకూ ఉత్తరాఖాండ్‌లో జరిగే 38వ జాతీయస్థాయి క్రీడాపోటీలకు సంబంధించి క్రీడాకారులకు కల్పించాల్సిన వసతులు, సౌకర్యాల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ముఖ్యంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు మరింత మెరుగైన శిక్షణ అందించాలని, దానికోసం కోచ్‌లు వ్యూహాత్మకంగా శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే శిక్షణ ఇచ్చేందుకు సామర్థ్యం కలిగిన కోచ్‌లను డిప్యుటేషన్ మీద శిక్షణ శిబిరానికి తీసుకురావాలన్నారు. ఉత్తరాఖాండ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఏపీ క్రీడాకారులు భారీగా పతకాలు సాధించాలన్నారు.

### స్కేటర్ జెస్సీరాజ్‌కు అభినందనలు..

ప్రధానమంత్రి బాలపురస్కార్-2025 అవార్డు గ్రహీత స్కేటర్ జెస్సీరాజ్ విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుని సోమవారం కలిశారు. స్కేటింగ్‌లో ఇప్పటివరకూ సాధించిన పతకాలు, అవార్డుల గురించి ఆమె వివరించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని, శాప్‌నుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

### బోసియా నేషనల్స్ పోస్టర్ ఆవిష్కరణ

2025 జనవరి 8నుంచి 16వరకూ విశాఖలోని స్టీల్‌ప్లాంట్ క్యాంపస్‌లో ఏపీ మెడ్‌టెక్ జోన్ ఆధ్వర్యంలో 9వ బోసియా సబ్ జూనియర్, సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శాప్ చైర్మన్ రవినాయుడు సోమవారం ఆవిష్కరించారు.

# క్రీడా వసతులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- క్రీడాకారులకు మెరుగైన శిక్షణ: ఎమ్మెల్యే ఆదిరెడ్డి
- క్రీడాభివృద్ధికి కేంద్ర సహకారం తీసుకుంటాం
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడి



రాజమండ్రి(చైతన్య రథం): రాష్ట్రంలోని క్రీడాకారులందరికీ అత్యుత్తమ క్రీడా వసతులు కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ కృషి చేస్తుందని, దానిలో భాగంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవినాయుడు తీసుకుంటున్న చొరవ హర్షించదగ్గ విషయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు.పట్టణంలోని ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 41వ సబ్-జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిరువురూ తొలుత జ్యోతిప్రజ్వలన చేసి యారోను విడిచిపెట్టి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల క్రీడాకారులకు ప్రయోజనకరంగా రాజమహేంద్రవరంలో స్పోర్ట్స్ కాంప్లెక్సులు,మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, స్పోర్ట్స్ ఎరీనాల ఏర్పాటుకు శాప్ తీసుకుంటున్న చర్యలు సంతోషదాయకమన్నారు. శాప్ చేస్తున్న కృషికి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా పూర్తి సహాయసహకారాలు అందించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. క్రీడావసతుల ఏర్పాటుకు కావాల్సిన వనరులను సమకూర్చేందుకు పూర్తిస్థాయిలో కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

### జాతీయ పోటీల నిర్వహణే ధ్యేయంగా..

జాతీయస్థాయి పోటీలు, ఖేలో ఇండియా పోటీలను సైతం రాజమహేంద్రవరంలో నిర్వహించేందుకు కావాల్సిన క్రీడాసదుపాయాలను కల్పించటానికి ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని శాప్ చైర్మన్ రవినాయుడు వివరించారు.



కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందు కు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కూడిన క్రీడా వసతుల కల్పన, అంతర్జాయతీ స్థాయి క్రీడాకారు లను తయారుచేయాలనే లక్ష్యంతో శాప్ ముందుకెళ్తుందన్నారు. జిల్లాలో నత్తనడకన సాగుతున్న క్రీడాభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసిందని, 2025 మార్చినాటికి పనులన్నింటినీ పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

నన్నయ్య యూనివర్సిటీలోని మల్టీ పర్పస్ ఇండోర్ హాలు, స్విమ్మింగ్ పూల్, రాజమండ్రిలోని స్టేడియం రోడ్డులో ఉన్న క్రీడావికాస కేంద్రం, త్యాగరాజ్ నగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్సు నిర్మాణాలను స్థానిక ఎమ్మెల్యేల సాయంతో త్వరలోనే పూర్తిచేసి వాడుకలోకి తీసుకొస్తామని హామీఇచ్చారు. విద్యార్థులు కూడా క్రీడల్లో రాణించాలని, వారికి ప్రావీణ్యమున్న క్రీడలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా, క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రవినాయుడు వెల్లడించారు. కార్యక్రమంలో డీఎస్డీఓ శేషగిరిరావు, ఆర్చరీ అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ చెరుకూరి సత్యనారాయణ, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ రవి, టీడీపీ నాయకులు సురేంద్రనాథ్ చౌదరి, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అండ్ కో కుంభకోణాల వల్లే విద్యుత్ భారం

- విజయసాయి వియ్యంకుడి లబ్ధికోసమే ట్రూఅప్ చార్జీలు
- నాసిరకం బొగ్గును జెన్కోకు అంటగట్టి నష్టం చేకూర్చారు
- అరబిందో దందాను బయటపెట్టి వాటిని రాబట్టాలి
- 104, 108 అంబులెన్సుల్లో కుంభకోణాలను బయటపెట్టాలి
- విజయసాయి దొంగల ముఠాపై సమగ్ర విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి హయాంలో వైసీపీ నాయకుల దోపిడీ పర్వం కారణంగానే నేడు ప్రజలపై భారం పడుతుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఏపీ జెన్‌కో కుంభ కోణంలో విజయసాయిరెడ్డి, జగన్‌రెడ్డి పాత్ర కీలకమైన పని ధ్వజమెత్తారు. సోమవారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయ న మాట్లాడారు. వైసీపీ నాయకుల దోపిడీలపై విచారణ జరిపేందుకు అన్నిశాఖల్లో సిబ్బంది కూడా సరిపోవడం లేదు.. రాష్ట్రాన్ని కుంభకోణాలకు కేంద్రంగా జగన్‌రెడ్డి మార్చడం వల్లే నేడు ప్రజలపై విద్యుత్ భారం పడుతుందని మండిపడ్డారు. కృష్ణపట్నం కోల్ సప్లై, పోర్టులు, అంబులెన్స్ సర్వీసులు ఇలా అన్నింటినీ అరబిందోకు జగన్‌రెడ్డి కట్టబెట్టాడు. మేము ఏమి చేసినా చెల్లుతుంది.. ప్రజలు ఏమైపోతే నాకేంటి.. ప్రజలపైనే భారం మోపుతాం అన్న చందంగా వ్యవహరించాడు. 15.02.2022న కృష్ణపట్నంలోని 2,400 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ జెన్‌కోకు 4.5లక్షల టన్నుల బొగ్గును అరబిందో సరఫరా చేసింది. ఆ బొగ్గు మొత్తం మట్టి మషానంతో కలిసి ఉందని.. టీఎల్ఎఫ్ ప్లాంట్ లోడ్ ఫాక్టర్ దిగజారిపోయిందని జెన్‌కో ఉద్యోగులు ధర్నా చేశారు. మట్టి మషానంతో కలిసిపోయిందని ఫొటోలతో నేను నిరూపించి ప్రశ్నిం చాను. కృష్ణపట్నం ఓడరేవులో ట్రైడెండ్ అండ్ నాలెడ్జ్ కంపెనీల పేరుతో లక్ష టన్నుల బొగ్గును దిగుమతి చేశారు. దీనిపై కూడా నాడు పోర్టు వద్ద మేము నిరసన చేయడంతో భయపడి బొగ్గు డంప్ చేశారు. టన్ను రూ.8,500 చొప్పున రూ.382 కోట్లు పెట్టి బొగ్గును ఏపీ జెన్‌కోకు అరబిందో సంస్థ అమ్మింది. జగన్‌రెడ్డి హయాంలో 40 శాతం ప్లాంట్ లోడ్ ఫాక్టర్ ఉండగా ప్రభుత్వం మారాగానే 55 శాతానికి పెరిగింది. నాసిరకం బొగ్గును కొనడం, మార్కెట్ ధర కంటే ఎక్కువ వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేయడం వంటి వాటి వల్ల ఏపీ జెన్‌కోకు సుమారు రూ.700 నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు నష్టం వాటిల్లింది. అన్నీ తెలిసి కూడా విజయసాయిరెడ్డి వియ్యంకుడికి ఆదాయం సమకూర్చ డం కోసం ట్రూఅప్, బొగ్గు అంటూ తదితర చార్జీల పేరుతో ప్రజలపై జగన్‌రెడ్డి భారం మోపాడు. పీఎల్ఎఫ్ శాతం పడిపోవడంతో పరిశ్రమలు, ఆక్వా పరిశ్రమలకు 24 గంట ల విద్యుత్ అందించలేకపోయాడు. నేడు ఏ అధికారైన లంచం తీసుకుంటే వెంటనే ఏసీబీ చర్యలు తీసుకుంటుంది. అరబిందోకు ప్రత్యేక చట్టమేమీ లేదు. వారు చట్టాలకు అతీతులు కారు. పెద్ద మొత్తంలో అరబిందో సంస్థ కుంభకోణాలకు పాల్పడినట్లు ఆధారా లు ఉంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? దీనిపై సీఐడీ, విజిలెన్స్ విచారణ జరిపి అరబిందో దోపిడీ దందాలను బయటపెట్టి ఏపీ జెన్‌కోకు జరిగిన నష్టా న్ని అరబిందో వద్ద నుండే రాబట్టాలని కోరారు. 104, 108 అంబులెన్స్ సర్వీసులలో కూడా అరబిందో కుంభకోణాన్ని అసెంబ్లీ సాక్షిగా నేను బయటపెట్టాను.. దీనిపై కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# పేదల భూములపై బొత్స డ్రైవర్ కన్ను

- ఆన్‌లైన్‌లో పేర్లు మార్చి తమను బెదిరిస్తున్నాడు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి ఫిర్యాదు
- అక్రమ మైనింగ్, దొంగ బిల్లులపైనా వినతిపత్రాలు
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ దువ్వారపు, సోమిశెట్టి



మంగళగిరి(చైతన్యరథం): తమకు వారసత్వంగా సంక్రమించిన భూమిని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కార్ డ్రైవర్ అక్రమంగా కొట్టేసేందుకు ఆన్‌లైన్‌లో పేర్లు మార్చి తమను బెదిరిస్తున్నాడని విజయగరం జిల్లా కొత్తవలస గ్రామానికి చెందిన మల్లా ప్రగడా సరస్వతి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. దీనిపై విచారించి అతనిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేసింది. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అర్జీలు స్వీకరించారు.

– తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని వీఆర్వో కె.వి.ఆదినారాయణ లంచం తీసుకుని అక్రమంగా మరొకరికి దొంగ పాస్ పుస్తకాలు ఇచ్చాడని పల్నాడు జిల్లా రాజుపాలెం మండలానికి చెందిన సకినాల కృష్ణ ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకుని తన భూమి తనకు దక్కేలా చూడాలని కోరారు.

– ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలంలో ఉన్న కృష్ణసాయి గ్రానైట్స్ పేరుతో జరుగు తున్న అనధికార మైనింగ్ దోపిడీపై విచారణ జరిపించాలని ముప్పూరి రంగారావు ఫిర్యాదు చేశాడు. వారు దోచుకున్న రూ.1690 కోట్లను ప్రభుత్వం రికవరీ చేయాలని వినతి పత్రంలో కోరారు.


– తమ స్థలంలో ఉన్న షాపులను అక్రమంగా మున్సిపల్ అధికారులు కూల్చారని అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటకు చెందిన ఎస్.ఎస్.మోమీన్ ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ కమిషనర్ వైసీపీ నేతలతో అంటకాగుతూ తాము చెప్పేది వినకుండా ఇబ్బంది పెడుతు న్నారని తెలిపారు. కూల్చవద్దని కోర్టు ఆర్డర్ ఉన్నా పట్టించుకోవడం లేదని ఆమెపై చర్య లు తీసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తాము కుమ్మరి కులవృత్తిని చేసుకు నేందుకు ప్రభుత్వం గతంలో స్థలం కేటాయించగా దాన్ని కొంతమంది కబ్జా చేశారని బాపట్ల జిల్లా వేమూరు మండ లం జంపని గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమణ నుంచి విడిపించి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

– అన్నమయ్య జిల్లా కలిగిరి మార్కెట్ లో సూపర్‌వైజర్ ఎస్.మస్తాన్ దొంగ బిల్లులు సృష్టించి విత్ డ్రా చేసుకుంటున్నా డని బండి ఈశ్వర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. అయన పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరాడు.

– వడ్డీ వ్యాపారి షేక్ హబీబ్ దొంగ పత్రాలు సృష్టించి విభిన్న ప్రతిభావం తురాలి నైన తన ఇంటిని కబ్జా చేశారని అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ షహీరా ఆవేదన వ్యక్తం చేసింది. వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

– ఎస్సీలమైన తాము టీడీపీకి అను కూలంగా ఉండటంతో వైసీపీకి చెందిన నాగేం ద్రరెడ్డి, కాటమరెడ్డి, సంజీవరెడ్డిలు తమ పొలానికి వెళ్లనివ్వకుండా అడ్డుకుం టున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు. పూర్వం నుంచి ఉన్న దారిలో వెళుతుంటే బెదిరిస్తూ తిడు తున్నారని వారిపై చర్యలు తీసుకుని రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.



## తత్కాల్ పథకం కింద 31 వరకూ
# ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించవచ్చు

**- మంత్రి లోకేష్ వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): ఇంటర్ విద్యార్థులకు నిర్దేశిత రుసుముతో ఈ నెల 31 వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం కల్పించినట్లు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతూ సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థుల అభ్యర్థన మేరకు తత్కాల్ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. నిర్దేశిత రుసుముతో ఈ నెల 31 వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశాన్ని కల్పించాం. వివిధ కారణాల వల్ల పరీక్ష ఫీజు చెల్లించని అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

# గిరిజనుల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

- పర్యాటకాభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు
- రోడ్ల నిర్మాణం, కంటైనర్ ఆసుపత్రితో వసతులు
- జగన్‌రెడ్డి హయాంలో గిరిపుత్రులపై నిర్లక్ష్యం
- ఆందోళనలు చేస్తే కేసులు పెట్టి వేధించారు
- టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్

అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్‌రెడ్డి గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు, విద్య, వైద్యం గురించి పట్టించుకోకుండా గాలికొదిలిందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ ధ్వజమెత్తారు. గత వైకాపా ప్రభుత్వం మద్యం, ఆదాయం పేరిట ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రుణాలు తెచ్చినా అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమని మండిపడ్డారు. వెనకబడిన జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.350 కోట్లు ఇస్తే ఆ నిధులను కూడా దారి మళ్ళించడంతో ఆ జిల్లాలు మరింత వెనకబడ్డాయన్నారు. గిరిజన ప్రాంతాలను కూటమి ప్రభుత్వం పర్యాటకంగా అభివృద్ధి చేయుటం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనుందని తెలిపారు.రోడ్లనిర్మాణం ద్వారా రహదారి కష్టాలుతీరనున్నాయని వివరించారు. రాష్ట్రంలో ఏడు ఐటీడీఏల పరిధిలో 9031గిరిజన గ్రామాలు ఉండగా వాటిలో 2162 పల్లెలకు ఇప్పటికీ రహదారి సదుపాయం లేదు.. అత్యవసర పరిస్థితు లలో డోలీ మోతలే దిక్కు.. కొండలు, గుట్టలు,ఎక్కి దిగి ఆస్పత్రికి చేరుకునే లోగా ప్రాణాలు గాలిలో కలిసి పోతున్న పరిస్థితి ఉందన్నారు. 2014-2019 మధ్య టీడీపీ పాలనలో ఫీడర్(బైక్) అంబులెన్సులను ప్రవేశపెట్టారు.అది కూడా వెళ్లలేని గ్రామాలకు డోలీల స్థానంలో రోగులను తరలించేందుకు స్ట్రెచర్లను ఇచ్చారని గుర్తుచేశారు. గత వైసీపీ హయాంలో అరబిందో చేతిలోఉన్న 108వాహనాలకు ప్రాధాన్యం ఇచ్చారు తప్ప ఫీడర్ అంబులెన్స్‌లను పట్టించుకోలేదు..స్ట్రెచర్‌లను పక్కనపెట్టి గిరి పుత్రులను నిర్లక్ష్యంచేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్లకోసం ఆందోళనలు చేసే గిరిజన సంఘాల నాయకులపై గత ప్రభుత్వంలో కేసులు పెట్టి వైసీపీ నాయకులు వేధించిన విషయం గిరిజనులు ఇంకా మర్చిపోలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిపుత్రుల వైద్య సదుపాయం కోసం గిరిజన ఏజెన్సీలలో డోలీల మోతకు స్వస్తిపలకడానికి కరడవలసలో కంటైనర్ ఆస్పత్రిని ఏర్పాటుచేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణా ళిక సిద్ధం చేసిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 481 పల్లెలకు రోడ్లు నిర్మించనుందని తెలిపారు. వాటిలో 100 మంది కంటే ఎక్కువ జనాభా ఉన్న 149 పీవీటీజీ గ్రామాలకు పీఎం జన్‌మాన్‌ద్వారా బీటీ రోడ్లు నిర్మించనుందని వివరించారు. 100మంది కంటే తక్కువ ఉన్న 78 పీవీటీజీ గ్రామాలతో పాటు 254 నాన్ పీవీటీజీ గ్రామాలకు ఉపాధి హామీ పథకంలో గ్రావెల్, మెటల్ రోడ్లు నిర్మాణం చేపట్ట నుందని, 2025 మార్చిలోగా ఈ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.

చైతన్యరథం

# తప్పు చేయకపోతే తప్పించుకు తిరగడం దేనికి?

## - పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

- బియ్యం మాయం చేసి డబ్బులు కడితే నేరం మాఫీ అవుతుందా
- అవినీతి మొత్తం బట్టబయలు చేస్తాం
- మరోసారి నోటీసులు ఇస్తాం: ఎస్పీ




అమరావతి (చైతన్యరథం): పేదల బియ్యాన్ని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని పందికొక్కులా బొక్కేసారని రాష్ట్ర గనులు, భూ గర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నంలో పేర్ని నాని కుటుంబానికి చెందని గోడౌన్ లో రేషన్ బియ్యం మాయమైన కేసుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్ని నానికి సహకరిస్తున్నారంటూ ఆరోపణలు ఉన్న అధికారులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. దీనిపై విచారణ జరుపుతామని... అధికారుల పాత్ర ఉందని తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పదేపదే నీతులు వల్లించే పేర్ని నాని ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. రేషన్ బియ్యం మాయం కేసులో నాని అడ్రస్ లేకుండా పారిపోయారన్నారు. పోలీసులు నోటీసులు ఇచ్చినా సమాధానం చెప్పలేదంటే తప్పు చేశానని ఒప్పుకున్నట్టే అని అన్నారు. కేసు విచారణకు సహకరించకుండా పేర్ని నాని, అతని కుటుంబం మచిలీపట్నం నుంచి పరారైపోయిందన్నారు. తప్పుడు పనులు చేసి డబ్బులు కడితే పేర్ని నాని దొర అవుతాడా అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కుంభకోణంపై సిట్ ఏర్పాటుకు సిఫారసు చేస్తానని చెప్పారు. కక్ష సాధింపులకు పాల్పడాల్సిన అవసరం తమకు లేదని... కక్ష సాధింపు చేస్తే స్కాంలో ఉన్న పేర్ని నాని కుటుంబం మొత్తాన్ని జైలుకు పంపేవాళ్లమని అన్నారు. దారి మళ్లిన బియ్యంపై వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో నాని ఉన్నారని చెప్పారు. తప్పు చేయనప్పుడు దొంగలా తప్పించుకుని తిరగడం ఎందుకని ఎద్దేవా చేశారు. కేసు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కేసులో పూర్తి స్థాయి విచారణ జరుగుతోందని.. పేర్ని నాని అవినీతి మొత్తాన్ని బట్టబయలు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

### మరోసారి నోటీసులు

కాగా.. కృష్ణా జిల్లా బందరులో కోటి రూపాయల రేషన్ బియ్యం మాయం కేసులో పేర్నినాని సతీమణి జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే గత పదిరోజులుగా జయసుధ అజ్ఞాతంలో ఉండటంతో ఆమెపై పోలీసులు లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. పేర్నినాని సతీమణి కోసం కృష్ణా జిల్లా పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. రేషన్ బియ్యం మాయంపై లోతైన విచారణ జరుగుతోందని కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని కుటుంబానికి నోటీసులు అందించామని.. ఆ నోటీసులు ఆయన చూడకపోవడంతో మరోసారి నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

# చంద్రబాబుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్టీ హాస్టళ్లకు రూ.11.56 కోట్లు మంజూరు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామికి ధన్యవాదాలు తెలిపిన సవిత



అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి ప్రాధాన్యం లభిస్తుంటుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల అభివృద్ధికి రూ.11.56 కోట్లు మంజూరు చేయడంపై ఆ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని ఆయన కార్యాలయంలో మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మతులకు రూ.11.56 కోట్లను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి డోలా వీరాంజనేయస్వామిని కలిసి ధన్యవాదాలు తెలిపిన అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం ఎస్టీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల హాస్టళ్లను గాలికొదిలేసిందన్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు...నా బీసీలు...అంటూ బడుగు, బలహీన వర్గాల వారిని జగన్ ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలు చదువు కోవడం జగన్‌కు ఇష్టం లేదన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను గత ఐదేళ్లపాటు పట్టించుకోలేదన్నారు. చిన్న చిన్న మరమ్మతులకు నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. చివరికి విద్యార్థులకు ఇవ్వాల్సిన డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించలేదన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల మరమ్మతులకు, విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించిన విషయాన్ని మంత్రి సవిత తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డల విద్యకు, అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు నిధులతో పాటు విద్యార్థుల డైట్ బిల్లులను కూడా చంద్రబాబు ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని మంత్రి డోలా బాల వీరాంజనేయులకు మంత్రి సవిత తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మతులకు నిధుల మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి క్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండాలి

- ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం (చైతన్యరథం): యేసు క్రీస్తు ఆశీస్సులు రాష్ట్రం, జిల్లా పై ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. శ్రీకాకుళంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో సోమవారం ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్ - 2024 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం క్రిస్టియన్ హైటీ కార్యక్రమన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రభుత్వం తరఫున, తన తరఫున ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. 2014-19లో చర్చిలకు రంగులు వేయటంతో పాటు, క్రైస్తవ సోదరుల కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు, పథకాలు ప్రారంభినట్లు చెప్పారు.

క్రిస్టియన్ సోదరులు శ్మశాన వాటిక అడిగితే వారికి భూమి కేటాయించాలని అధికారులను ఆదేశించి, కాంపౌండ్ వాల్ కూడా నిర్మించాలని సూచించినట్లు చెప్పారు. పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు ఐదు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని క్రిస్టియన్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాస్టర్లలో గ్రూపులు ఉండకూడదని చెప్పారు. అందరూ సమానంగా ఉండాలన్నారు. ఒకరితో ఒకరు శాంతి, సమాధానం, ప్రేమతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పాస్టర్ కృపానందం, తదితరులు మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదిన విశిష్టతతను వివరించారు. ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, జిల్లాలోని ఆయా సంఘాలకు సంబంధించి పాస్టర్లు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# టూరిజంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ ఉద్ఘాటన
- బోర్డు సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ 1గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) చైర్మన్ నూకసాని బాలాజీ ఉద్ఘాటించారు. సోమవారం విజయవాడ ఆటోనగర్‌లోని పర్యాటక శాఖ కార్యాలయంలో ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ అధ్యక్షతన బోర్డు సభ్యులు సమావేశమై వివిధ అంశాలపై సమీక్షలు నిర్వహించి కొన్ని తీర్మానాలు ఆమోదించారు. ప్రధానంగా ఏపీ పర్యాటక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి ఈ సందర్భంగా బోర్డు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధిదాయకమైన, వినూత్నమైన కొత్త టూరిజం పాలసీ-ని ఆమోదించడం సంతోషంగా ఉందన్నారు. తద్వారా రాష్ట్ర పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని బోర్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికత, కృషికి సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తీర్మానించారు. ముఖ్యంగా జీడీపీ పెంపు, ఉపాధి కల్పన, పర్యాటకులకు అందుబాటులోకి వసతి సౌకర్యాలు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తామని బోర్డు సభ్యులు వెల్లడించారు.

# రుషికొండ బీచ్ రహదారి పునరుద్ధరణ



విశాఖపట్నం (చైతన్యరథం): రుషికొండ బీచ్‌కు వెళ్లే ప్రధాన రహదారి పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో సర్వత్రా సంతోషాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో సోమవారం రహదారిని పునః ప్రారంభించిన ఎంపీ ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ.. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.2 కోట్లుతో అత్యాధునిక సదుపాయాలతో సుందరంగా 2018 సంవత్సరంలో నిర్మించి వినియోగంలోకి తెచ్చిన ఈ రహదారిని వైకాపా ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం మూసివేయడంతో సందర్శకులు, స్థానికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయని వివరించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా దీని పునరుద్ధరణకు చర్యలు తీసుకుందన్నారు గోవా, బ్యాంకాంగ్ తదితర బీచ్ల కంటే పర్యాటకులను ఆకర్షించేలా రుషికొండ బీచ్ పరిసర ప్రకృతి అందాలు ఎంతో ఆహ్లాదకరరీతిలో ప్రాధాన్యత సంతరించుకున్నాయని అభివర్ణించారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ తదితర కూటమి పార్టీల నేతలు, టూరిజం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదులో అలసత్వం వీడాలి : కలిశెట్టి



జి.సిగడాం (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వ నమోదులో అలసత్వం వీడాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సూచించారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గం నుంచి లక్ష సభ్యత్వాలను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాల న్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఇటీవల వైసీపీ వర్గీయుల దాడిలో గాయపడిన మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్తలు నాయిన సూర్యనారాయణ, నాయిన వెంకటరావు.. అలాగే అనారోగ్యంతో బాదపడుతున్న చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు భూపతి శ్రీరామూర్తిని ఆయన పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కుమరాపు రవికుమార్, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, టంకాల మౌళీశ్వరరావు, కుదిరెళ్ల బుజ్జి, కంచరాన సూరన్నాయుడు, సిరుగుడి గోవిందరావు, కూనుబిల్లి కూర్మారావు, మజ్జి కన్నంనాయుడు, జక్కంపూడి దాసు, కామోజులు సీతారాం, బెవర జగన్నాథరావు, తదితరులు ఉన్నారు.

# నెల్లిమర్ల టీడీపీలోకి చేరికలు... ఆహ్వానించిన నేతలు

నెల్లిమర్ల (చైతన్యరథం): మండలంలోని పూతికపేటకు చెందిన 25 కుటుంబాలు టీడీపీలో చేరాయి. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామ పార్టీ నాయకులు సుంకర లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ శీల రాములప్పుడు ఆధ్వర్యంలో వీరంతా చేరారు. ఈ మేర కు మార్క్‌ఫెడ్ చైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ తదితరులు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లాకార్యదర్శి లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి కళ్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.



జనసేనలోకి 50 కుటుంబాలు..

బొండపల్లి మండలంలోని గొల్లుపాలెం, కొండపేటకు చెందిన వైసీపీ నుంచి 50 కుటుంబాలు జనసేనలో చేరాయి.ఆదివారం జనసేన పీఏసీ సభ్యురాలు పదాలఅరుణ వారికి కండువాలు వేసి ఆహ్వానించారు.కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మునకాల జగన్, రాపాకసాయి, తిరుపతిరావు, గంగరాజ్,శ్రీను, శ్యామలరావు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

పార్వతీపురం (చైతన్యరథం): క్రీస్తు బోధనలు, సందేశం యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు (హైటీ) ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేసి పాస్టర్లకు తినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని క్రైస్తవులందరికి ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ చాలా ప్రత్యేకమైందని, చల్లని, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకునే పండుగని అన్నారు. ప్రతీ ఏడాది క్రిస్మస్ రోజున స్థానికంగా ఉండే చర్చికి హాజరై ప్రార్థన చేస్తానని కలెక్టర్ గుర్తుచేసుకున్నారు. మనం ఎప్పటికి మంచి చేస్తే మరింత మంచి జరుగుతుందని క్రీస్తు బోధనలు తెలిపాయని, తోటివారిని ప్రేమించాలనే క్రీస్తు సందేశం యావత్ ప్రపంచానికే ఆదర్శమని చెప్పారు.




# అధైర్యపడకండి అండగా ఉంటాం



కురుపాం (చైతన్యరథం): అధైర్యపడకండి... అండగా ఉంటామని బాధిత కుటుంబానికి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరీ భరోసా కల్పించారు. గత శనివారం పొలానికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన ఘటనలో సోమవారం బాధిత కుటుంబాన్ని స్థానిక నేతలతో కలిసి ఆమె పరామర్శించారు. ఇద్దరు అన్నదమ్ముల మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పత్తిపంటను చూసేందుకు వెళ్లిన అన్నదమ్ములు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం అత్యంత బాధాకరమని, కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. మృతుల మరో సోదరుడు కృష్ణ కూడా నాలుగేళ్ల కిందట అలమండ సమీపంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మొత్తంగా ముగ్గురు అన్నదమ్ములు విద్యుదా ఘాతంలో మృతి చెందడాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు జీర్ణించుకోలేపోతున్నారు. ఈ విషాదకర ఘటనతో శిఖబడి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. కుటుంబసభ్యులను పరామర్శించిన వారిలో మాజీమంత్రి శత్రుచర్ల విజయరామరాజు, దొంకాడ రామకృష్ణ, దత్తి లక్ష్మణరావు, మూడడ్ల సత్యంనాయుడు, బొంగు సురేష్, జోగి భుజంగరావు, నందివాడ కృష్ణబాబు, గురాన శ్రీరామ్మూర్తినాయుడు, దాసరి రామారావు, జనసేన నాయకులు బాబుపాలూరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నాం



కోటబొమ్మాళి (చైతన్యరథం): వైసీపీ హయాంలో అస్తవ్యస్త నిర్ణయాలతో విద్యా వ్యవస్థను నాశనం చేశారని.. ప్రస్తుతం దాన్ని ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కొత్తపేట కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో నాబార్డు నిధులు రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఇంటర్ విద్యార్థులకు జనవరి నుంచి మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని తెలిపారు. శిలాఫలకాలపై చిత్రాలు వద్దని అధికారులకు మంత్రి సూచించారు. ఎస్పీ లక్ష్మీప్రశాంతి, జిల్లా మిల్లర్ల సంఘం గౌరవాధ్యక్షుడు కింజరాపు ప్రసాదరావు, అధ్యక్షుడు బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర గాయాలు



అనకాపల్లి మండలం రేబాక పంచాయతీ కాపుశెట్టివానిపాలెం గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ పనులు చేస్తుండగా డెక్కింగ్ కర్రలు విరిగి ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ రైటర్ సత్యనారాయణ తెలిపిన వివరాలివి. కాపుశెట్టివానిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి భవనం రెండో అంతస్థులో బయట నుంచి ప్లాస్టింగ్ చేసేందుకు డెక్కింగ్ కర్రలను భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం పనిచేస్తుండగా కర్రలు ఒక్కసారిగా విరగడంతో శ్రీకాకుళం జిల్లా నౌపడకు చెందిన లోపింటి సోమేశ్వరరావు, నౌపడ మండలం పాతలింగుడు గ్రామానికి చెందిన జేరు చిన్నారావు, రాయగడకు చెందిన కృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా ఇటీవల కురిసిన వర్షానికి ఆ డెక్కింగ్ కర్రలు నానిపోవడంతో ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని స్థానికులు అంటున్నారు

## బెల్ట్ తీస్తా... హెచ్చరించిన అయితాబత్తుల !



అమలాపురం (చైతన్యరథం): తన నియోజకవర్గం పరిధిలో వున్న మద్యం షాపులకు అనుబంధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు హెచ్చరించారు. అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మద్యం షాపు ల నిర్వాహకులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మామూళ్లు ఇస్తున్నట్లు కొంతమంది కావాలని ప్రచారం చేస్తున్నారని వాటిని ఎమ్మెల్యే తోసిపుచ్చారు. అటువంటి వ్యక్తుల తీరును ఆయన ఖండించారు. ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, టీడీపీ నాయకులు అధికారి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మత్తు పనులను పరిశీలించిన సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): నేషనల్ హైవే నుండి ముమ్మిడివరప్పాడు మీదుగా వెళ్లే రోడ్డు మరమ్మత్తులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పరిశీలించారు.సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని సత్యానందరావు అన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలి

- గోదావరి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్



రాజోలు (చైతన్యరథం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం, రాజోలు మండలం, పొన్నమండ గ్రామంలో జరిగిన నియోజవర్గ మండల పార్టీ అధ్యక్షులు మరియు సభ్యత నమోదు వాలంటీర్లు కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. నియోజవర్గంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వాలు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. డిసెంబర్ 30వ తేదితో ముగియనున్న తెలుగుదేశంపార్టీ సభ్యత్వాలను విధిగా తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా తీసుకోవాలని గుబ్బల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సఖినేటిపల్లి టీడీపీ మండల అధ్యక్షులు ముప్పర్తి నాని, మలికిపురం మండల అధ్యక్షులు ఆదబాల యుగంధర్, బూత్ కమిటీ కన్వీనర్ చాగంటి స్వామి, ఎంపీటీసీ కదలి మోహన్, వాలంటీర్లు వద్దీ చత్రపతి భీమారావు, కదలిరమేష్, బోళ్ళ రాజేష్, కోడెల అజయ్, కుడిపూడి సురేష్, కుడుపూడి మణికుమార్, యల్లమిల్లి సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉండాలి : లోకం నాగమాధవి



సాగునీటి సమస్య పరిష్కరించి రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి కోరారు. ముంజేరు సమీపంలో ఉన్న ఎమ్మెల్యే స్వగృహంలో డెంకాడ ఆయకట్టు నీటి సంఘ అధ్యక్షులు ఎస్.రమణ ఆమెను కలిశారు. అలాగే ముంజేరు జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే లోకంనాగమాదవికి పూసపాటిరేగ మండలంలోని తిప్పలవలస మత్స్యకారులు కలిశారు. గ్రామానికి చెందిన తొమ్మిది మంది మత్స్యకారులు సముద్రంలో చేపలవేటకు వెళ్లి ఒడిశా తీరంలో కోస్టు గార్డ్ సిబ్బందికి పట్టుబడిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి మత్స్యకారులను విడుదలచేయించారు. ఈమేరకు మత్స్యకారులు ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులతో కలిసి అభినందించారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్ళి కానుకలు అందజేత



జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన తారు వీరలక్ష్మి పురం సెట్ దంపతులకు గండేపల్లిమండలం గ్రామానికీ మల్లేపల్లి గ్రామానికి చెందిన నట్టే నాగలక్ష్మి సిహెచ్ కిరణ్ కుమార్ దంపతులకు కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు 20 వేల రూపాయలు చప్పున రెండు జంటలకు 40 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకొనే పేదింటి వధువు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, దీనికోసం 9 రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, తోట నవీన్, మారిశెట్టి భద్రం, జీనుమణి బాబు, జాస్తి వసంత్, బుర్రి సత్తిబాబు, దిడ్డి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, జట్ల వీరబాబు, మంచి కంటి శ్రీను, జ్యోతుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యానికి మించి రైతులు ధాన్యాన్ని విక్రయించారు

తాళ్లపూడి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో లక్ష్యానికి మించి రైతులు ధాన్యాన్ని విక్రయించారని, మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు చేపటామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తాళ్లపూడి మండల పరిషత్తు సర్వసభ్యసమావేశాన్నికి ఆయన సోమవారం సాయంత్రం హాజరయ్యారు. గత వైకాపా హాయంలో చిరిగిన సంచులు, కొనుగోళ్ల, చెల్లింపులో సవాలక్ష ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం రెండు గంటల్లోనే రైతుల ఖాతాకు నగదు జను అవ్వడంతో రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. అనంతరం పెద్దేవం, ప్రక్కిలంకకు చెందిన ఇరువురికి 1,21,120 ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను అందజేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో సాగు చేసిన పోషణ్వాటికలో భాగంగా సాగుచేసిన ఆకుకూరలను గర్భిణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పరమేశ్వరరావు, కోట్శీను, హనుమంతురావు, శేషు, గంగరాజు, శంకరం పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ ప్రత్యేక విభాగం

పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ ప్రత్యేక విభాగాన్ని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. సోమవారం కాకుండా ఇతర పనిదినాల్లో వచ్చే అర్జీదారులు ఈ కేంద్రంలో తమ సమస్యలు తెలియజేస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు వచ్చి పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. పార్వతీపురం డివిజను పరిధిలో చౌకధరలు దుకాణాల నిర్వహణకు డీలర్ల నియామకం కోసం పరీక్షను సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించారు.

## ఎన్టీఆర్‌కు లేరు సాటి : వేగుళ్ల జోగేశ్వరరావు



మండపేట (చైతన్యరథం): యుగపురుషుడు దివంగత ఎన్టీఆర్ అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, సీఎం ప్రోగ్రాం కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. మండపేట మండలం తాపేశ్వరం సెంటరులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చిత్రపరిశ్రమతోపాటు రాజకీయ రంగంలో తన దైన ముద్ర వేసుకున్నారని అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసిన పార్టీ శ్రేణులను వారు అభినందించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డిప్రసాద్, మాజీ ఎంపీపీలు గోసాల సుజాత, తాపేశ్వరం గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి, అర్తమూరు ఉప సర్పంచ్ కర్రి సత్యనారాయణరెడ్డి, పితాని వేంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఎన్.వీర్రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి, టీడీపీ నేతలు నూని వీర్రాజు, నేతలు పాల్గొన్నారు.

## పార్సిల్‌లో శవం... ఉండిలో కలకలం... పురోగతిలో కేసు



యండగండి (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం యండగండి గ్రామంలో కలకలం సృష్టించిన పార్సిల్లో శవం కేసులో పురోగతి లభించింది. ఆ మృతదేహం కాళ్ల మండలంలోని గాంధీనగరం వాసి బర్రె పర్లయ్యదిగా గుర్తించారు. మృతుడి స్వగ్రామానికి వెళ్లి పోలీసులు విచారణ చేపట్టారు. గురువారం రాత్రి పార్సిల్ ఘటన కలకలం సృష్టించింది. తులసి అనే మహిళకు వచ్చిన ఇంటి నిర్మాణ సామగ్రి పార్సిల్లో శవం కనిపించింది. ఎలక్ట్రికల్ వస్తువులు వచ్చాయనుకొని ఆమె చెక్కపెట్టెను తెరిచి చూడగా.. అందులో శవం కనిపించడంతో కంగుతింది. తులసి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తులసి ఫోన్ కు మెసేజ్ పంపిన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఆమె మరిది శ్రీధర్ వర్మపై పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఘటన జరిగిన జరిగిన రోజు అతడు అదృశ్యమయ్యాడు. దీంతో అతడి ఆచూకీ కోసం హైదరాబాద్ వెళ్లి విచారిస్తున్నారు. పార్సిల్ పంపిన ఎర్ర కారులోని మహిళ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# పాఠశాలపై ప్రమాదకరంగా కరెంటు తీగలు

◆ తొలగించాలని మంత్రి మండిపల్లి ఆదేశం



చిన్నమండెం (చైతన్యరథం): చిన్నమండెం మండలంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల పైన ఉన్న కరెంటు తీగలను వెంటనే తొలగించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అక్కడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉర్దూ పాఠశాల పైకప్పు మీదుగా కరెంటు తీగలు వెళ్తున్నాయని దీని వల్ల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని మంత్రికి తెలిపారు. దీంతో మంత్రి వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి కరెంటు తీగలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి సోమవారం చిన్నమండెం మండలం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కరించేందుకు నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఇందులో భాగంగా చిన్నమండెం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నూతన బోరు వేసి విద్యార్థులకు నేటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి అక్కడి వసతులు గురించి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ కావాలని ఉపాధ్యాయులు కోరగా మంత్రి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.



## సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి డోలా పాల్గొన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు, (చైతన్యరథం): నగరంలో సోమవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, యేసుక్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. మానవాళి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు యేసుక్రీస్తు అన్నారు. ఆయన బోధనలు ఆచరిస్తే సమాజంలో అశాంతి, అల్లర్లకు తావుండదన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యేసుక్రీస్తు కృప, కరుణ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



## గుండ్లగుట్లపల్లి వద్ద వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్‌కు మోక్షం

◆ పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి

పాకాల (చైతన్యరథం): చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పాకాల మండలం పేరసానిపల్లి పంచాయితీ గుండ్లగుట్లపల్లి వద్ద వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్‌ను సోమవారం పరిశీలించారు.అదవపల్లి రిజర్వాయర్ నుండి గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్‌కు నీరు చేరుతుంది. అనంతరం నీటిని శుద్ధి చేసి పైప్‌లైన్ ద్వారా చిత్తూరు ఎన్టీఆర్ జలాశయానికి చేరుతుంది. 2019 సంవత్సరం నుండి గత పాలకులు, ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరితో గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్ పనులు నిలిచిపోయాయి. గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్‌కు స్థలం ఇచ్చిన రైతులతో చిత్తూరు జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వానికి స్థలం ఇచ్చిన రైతులను నష్టపరిహారం చెలించారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు ఎన్టీఆర్ జలాశయం కు వచ్చే నీరును కొంత నీరు పాకాల మండలంలోని చెరువులకు, రైతులకు నీరు అందించాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. స్పందించిన కలెక్టర్ సుమిత్ కుమార్ 0.2 టీఎంసీల నీళ్లను ఇస్తామని ఎమ్మెల్యే, రైతులకు హామీ ఇచ్చారు.0.2 టీఎంసీల నీళ్ళను పాకాల మండలంలోని రైతులకు, చెరువులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యేకు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుండ్లగుట్టపల్లి వాటర్ ట్రీట్మెంట్ కు స్థలం ఇచ్చిన రైతులకు ఇచ్చిన నష్టపరిహారం 9 లక్షల రూపాయులు మాత్రమే అని కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యేకు రైతులు తెలిపారు. రైతులకు మరింత నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రికి అలాగే రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్ టెండర్ల విషయం తీసుకెళ్తానని రైతులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. గుండ్లగుట్లపల్లి వాటర్ ట్రీట్మెంట్ ట్యాంక్ పనులకు టెండర్ల ద్వారా పిలిచి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.అనంతరం పదిపట్లబైలు గ్రామానికి ఎమ్మెల్యే పులివర్తి నాని చేరుకున్నారు. అనంతరం పదిపట్లబైలు చెరువు పూర్తి స్థాయి నిండడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు తో కలసి జల హారతి పట్టారు. చెరువును ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు.

**అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం**

తిరుమల (చైతన్యరథం): తిరుపతి లక్కీ ఫర్ యు ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన శ్రీ సూర్య పవన్‌కుమార్ అనే భక్తుడు సోమవారం టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఒక కోటి 10 వేల 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి డీడీని అందజేశారు.



# రాళ్లపాడు చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

◆ నియోజకవర్గం అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం

◆ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు(చైతన్యరథం): రాళ్లపాడు ప్రాజెక్టుపై రైతులకు ఎటువంటి అపోహలు వద్దని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యతను తీసుకుంటానని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు హామీ ఇచ్చారు. సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రాజెక్టు నిర్వహణ మరి అధ్వాన్నంగా ఉందన్నారు. ప్రాజెక్ట్ నిర్వహణ కోసం 2001,2022-23 సంవత్సరంలో వచ్చిన నిధులతో ఎటువంటి పనులు చేయకుండానే నాయకులు దోచుకుని ప్రాజెక్టును ఈ పరిస్థితికి తీసుకువచ్చారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అంకితభావంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పంటలు ఎండిపోకుండా నీరు అందించాలని, రైతుల కోసం ఎంత ఖర్చు పెట్టడానికైనా ఈ కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే చెప్పారు.అభివృద్ధి కమిటీకి తాను వ్యతిరేకం కాదని ప్రజలకు మంచి చేయటానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని చెప్పారు. కానీ ఉదయం వైసీపీ కార్యాలయంలో కేక్ కటింగ్‌లతో సాయంత్రం అభివృద్ధి కమిటీ అంటే ప్రజలు ఎలా నమ్ముతారని ఎమ్మెల్యే విమర్శించారు.అభివృద్ధి విషయంలో సలహాలు ఇవ్వండి స్వీకరిస్తాము,అంతేకానీ ప్రజలలో తనమీద లేనిపోని అపోహలను సృష్టించవద్దని అభివృద్ధి కమిటీకి సూచించారు. గత నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించామని, పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందువలన పట్టణానికి ఉత్తరం వైపుగా బైపాస్ మంజూరు నిధులు మంజూరు చేయాలని కోరగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలో హార్టీ కల్చర్ యూనివర్సిటీకి శాశ్వత భవనాలను నిర్మించాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నెల్లూరు జిల్లా నుంచి తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే హామీని త్వరతగతిన అమలయ్యే విధంగా చూడాలని కోరామని తెలిపారు.రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను గత తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రతిపాదించగా తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదన్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కందుకూరు మున్సిపల్ ఎలక్షన్లు గత 2007 సంవత్సరంలో జరిగాయని అప్పటినుంచి పురపాలక సంఘానికి ప్రతి సంవత్సరం వచ్చే రెండు కోట్ల ప్రభుత్వ నిధులను కోల్పోవాల్సి వస్తుందని దీనికి పరిష్కారంగా ముందడుగు వేసి కేసులు వేసిన వారితో మాట్లాడి కేసు ఉపసంహారణ చేసుకునే విధంగా ప్రయత్నించి,ఎన్నికలు జరిపి పురపాలక సంఘ అభివృద్ధికి కొరకు చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,పార్టీ నాయకులు షేక్ రఫీ,రాయపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతికి కూటమి పెద్దపీట

◆ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టీకరణ

◆ రైతులకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు



దర్శి (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి మండలం, తానాంచింతల ప్రాంతంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా పొలాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులను రాజును చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ మనది రైతు ప్రభుత్వమని నిరూపిస్తున్నారని అన్నారు. మిర్చి వంటి పంటలను నిల్వ చేసుకునేందుకు దర్శి మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. సాగర్ కుడి కాలువ చివర భూములను దర్శి ప్రాంతంలో కాల్వల మరమ్మతులు చేసేందుకు మంత్రి రామానాయుడుతో చర్చించానని తెలిపారు. వైసీపీ నిర్లక్ష్యానికి గురైన వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేందుకు కృషి జరుగుతోందన్నారు. ఇటీవల మంత్రులు ప్రాజెక్ట్‌ను సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఖోఖో కేరాఫ్ కనిగిరిగా గుర్తింపు రావాలి

◆ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, (చైతన్యరథం): ఖోఖో కేరాఫ్ కనిగిరిగా గుర్తింపు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఖోఖో ఆటకు కనిగిరి విద్యార్థులు ఎన్నో విజయాలు సాధించారని, ఆ పేరును సార్థకం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల తిరుపతి జిల్లా పుత్తూరులోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలురు, బాలికల జట్లు వరుసగా మూడవ సంవత్సరం విజయం సాధించాయి. బాలికల జట్టు వివిధ దశలలో నెల్లూరు, అనంతపురం జట్లపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు వెళ్లింది. క్వార్టర్ ఫైనల్స్‌లో కృష్ణా జిల్లాపై విజయం సాధించి సెమీఫైనల్‌కి, సెమీఫైనల్‌లో తూర్పుగోదావరి జిల్లాపై విజయం సాధించి ఫైనల్‌కి, ఫైనల్లో చిత్తూరు జిల్లా పై విజయం సాధించి కప్పుని కైవసం చేసుకుంది. ఈ టీంలోని మొత్తం 12 మంది క్రీడాకారులు కనిగిరి ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అభినందించారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

◆టీడీపీ శ్రేణులకు తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహ యాదవ్ పిలుపు

తిరుపతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ఉన్నతమైన ఆశయాలతో ప్రజల సంక్షేమం కోరి తెలుగుదేశం పార్టీ స్థాపన చేశారని, అదే మార్గంలో ఆయన ఆశయాలుకు అనుగుణంగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ముందుకు సాగుతున్నారన్నారు. అటువంటి పార్టీలో ప్రజలందరూ భాగస్వాములై సభ్యత్వం తీసుకోవాలని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ జి నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 2,46,561 మంది ప్రజలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారన్నారు. వెంకటగిరి, గూడూరు శ్రీకాళహస్తి సూళ్లూరుపేట తిరుపతి తదితర నియోజకవర్గాలలో ప్రజలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతోందని అందరూ పార్టీ సభ్యత్వం తీసుకొని సంక్షేమ పథకాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సభ్యత్వం నమోదులో భాగంగా ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్ష రూపాయలు బీమీ సౌకర్యం ఉందని ఆయన తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో మనోహర చారి రవి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.



## అన్నదాత సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం

◆మంత్రి పార్థసారధి స్పష్టీకరణ

◆రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

తిరుపతి (చైతన్యరథం): జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల రైతు వ్యతిరేక వైసీపీ ప్రభుత్వంలో రాయితీలు లేక, ఎరువులు అందక, సూక్ష్మ సేద్యం, యంత్ర పరికరాలు దూరమై రైతన్నలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు సూక్ష్మ సేద్యం అమలుకు మార్గదర్శకాలు జారీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రాయితీపై రైతులకు వ్యవసాయ సామాగ్రి అందిస్తోందన్నారు. సహకార సంఘాల్లో రైతులకు ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచి, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల లోపే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని మంత్రి వివరించారు. భూసార పరీక్షలు - భూసార పరీక్షా ఫలితాల పత్రాలు జారీ చేయడంతో పాటు పొలం పిలుస్తోంది, పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), డిజిటల్ వ్యవసాయం - ఈ-పంట, డి-కృషి యాప్ పెస్ట్ డిసీజ్ సర్వైలెన్స్ సిస్టమ్ , డ్రోన్ గ్రూపుల ఏర్పాటు కౌలుదారు సాగుహక్కు పత్రాల జారీ- ఆంధ్రప్రదేశ్ క్రొత్త కౌలు చట్టం, 2024 వంటి నూతన సంస్కరణలతో రైతులకు మేలు చేకూర్చే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీ పార్ధ సారధి వివరించారు.



## వెలుగొండ దెబ్బతోనే జగన్‌రెడ్డి మాడు పగిలింది

◆పూర్తికాని ప్రాజెక్టు జాతికి అంకితం చేశారు, ప్రజలను దారుణంగా మోసగించారు, అందుకే అదను చూసి వైసీపీకి బుద్ధి చెప్పారు

◆భూ తగదాలకు తెరతీశారు.. సదస్సులతో తప్పుడు నిర్ణయాలకు చెక్

◆ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, (చైతన్యరథం): గత వైసీపీ పాలకులు చేసిన తప్పులను సరిచేయడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం మండలంలోని గోగులదిన్నె గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజల నుండి అర్జీలను తీసుకొని కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతించిన వైసీపీ పాలనలో రెవిన్యూ శాఖలో జరిగిన తప్పులను సరి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ ఆలోచించి ఈ రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వీకరించిన అర్జీలలో కొన్నిటికి తక్షణ పరిష్కారం చూపిస్తామన్నారు. కొన్నిటికి 45 రోజులలో రెవిన్యూ అధికారులు ఎంక్వయిరీ చేసి పరిష్కారం చూపిస్తారని అన్నారు. ప్రజలు వందల్లో అర్జీలను ఇస్తున్నారని గత వైసీపీ నాయకులు చేసిన భూమాయలకు ఇంతకంటే రుజువేం కావాలని ప్రశ్నించారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఒక్క గోగులదిన్నె గ్రామంలోనే వందల అర్జీలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మార్కాపురం మండలంలో ఎక్కువ వస్తున్నాయన్నారు. దీన్ని బట్టి మార్కాపురం మండలంలో అధికంగా సమస్యలు ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. గత వైసీపీ పాలకులు ప్రజల సమస్యలను పక్కనపెట్టి సంపాదనపైనే దృష్టి పెట్టారని దాని ఫలితమే వైసిపి ఘోర ఓటమి అని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయిందని గత ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి ప్రాజెక్టును హడావుడిగా జాతికి అంకితం చేశారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే దాదాపు 2 వేల కోట్ల రూపాయలు అవసరమని ఇప్పటినుండి 24 గంటలు కష్టపడ్డా ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రెండు సంవత్సరాలు పడుతుందన్నారు. ఏ విధంగా ప్రాజెక్టు పూర్తయిందని గత ముఖ్యమంత్రి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారో ప్రజలకు అర్థమైపోయిందన్నారు. తామేమీ అమాయకులం కాదని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

రాజంపేట (చైతన్యరథం): ఒంటిమిట్ట మండలం, నర్వకాటిపల్లి గ్రామానికి చెందిన, జంధ్యం కృష్ణవేణి సీఎం రిలీఫ్)ఫండ్ కోసం రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కార్యాలయం నుంచి దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనమందరం చూసామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సాయం అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు.

## యుద్ధ నివారణకు శాంతియుత పోరాటం

◆రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): మన దేశం శాంతియుత దేశమని యుద్ధ నివారణకు ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా శాంతియుత పోరాటం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

సోమవారం రాయచోటి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో సేవ్ ఎర్త్ నో వార్ (యుద్ధం వద్దు శాంతి ముద్దు) అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని మన దేశం శాంతి సామరస్యానికి నిలయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి విపత్తు ఎదురైనా శాంతియుత వాతావరణంలో ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.




మహాత్మాగాంధీ హయాం నుంచి మనం శాంతియుత మార్గంలో నడుచుకుంటున్నామన్నారు. ఎన్నో దేశాలలో యుద్ధాలు జరిగి ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగినప్పటికీ మనదేశం మాత్రం అందుకు దూరంగా ప్రజలకు ప్రశాంత జీవనాన్ని అందిస్తోందన్నారు. మనదేశంలో ఎటువంటి యుద్ధాలు జరగకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని సందేశం ఇస్తూ రాయచోటి ప్రాంతం నుంచి సేవ్ఎర్త్ నోవార్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్ని జిల్లాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రపంచానికి శాంతి సందేశాన్ని పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ మార్గంలో నడిచి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ భారతదేశం కర్మభూమి అన్నారు. ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా శాంతియుత పోరాటం చేయడం వల్ల ఎటువంటి సంఘటనలు జరగకుండా నివారించవచ్చునన్నారు. అన్నమయ్య నూతన జిల్లాలో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ఎస్ఎన్ కాలనీ శివాలయం వరకు విద్యార్థిని విద్యార్థులచే యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదాలతో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థుల విద్యార్థులు, లైన్స్ క్లబ్ సభ్యులు పట్టణపుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఆగిన రైల్వే లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

◆రైల్వే సహాయ మంత్రి సోమన్నకు

## రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు వినతి

తుముకూరు : ఆంధ్రప్రదేశ్ -కర్ణాటకలను కలిపే రాయదుర్గం - తుముకూరు రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తిచేయాలని తుముకూరులో సోమవారం కేంద్ర జలశక్తి, రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నివాసంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి కలసి మంత్రితో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి, రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న మాట్లాడుతూ 15 ఏళ్ళ కిందట రాయదుర్గం - తుమకూరు రైల్వే లైన్ మంజూరు కాగా ఇప్పటికి వరకు పూర్తి కాలేదన్నారు. ఈ పనులను ఏడాదిన్నర లోపల పూర్తిచేసి రాయదుర్గం - మడకశిర మీదుగా తుమకూరుకు రైలును నడపుతామని హామీ ఇచ్చారు.



## అర్జీలు స్వీకరించిన హిందూపురం ఎంపీ

పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ పట్టణంలోని తన కార్యాలయంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారధి సోమవారం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. తన కార్యాలయానికి వచ్చిన ప్రజలు , నాయకులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్జీలు పరిశీలించి తప్పకుండా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

# పేరు గొప్ప పులివెందుల దిబ్బ

◆పట్టణంలో అడుగంటిన అభివృద్ధి
◆ సొంతగడ్డకు జగన్‌రెడ్డి మోకాలడ్డు
◆ప్రజల కోసం కనికరించి సాయం చేయండి
◆మున్సిపల్ శాఖ మంత్రితో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

అమరావతి: జగన్ రెడ్డి అడ్డాగా చెప్పుకునే పులివెందుల పరిస్థితి అమ్మ పెట్టా పెట్టదు.. అడుక్కోనివ్వదు అన్న చందంగా తయారయిందని శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వాపోయారు. జగన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ పులివెందుల పట్టణం పేరుగొప్ప వూరు దిబ్బగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి పులివెందుల సమస్యలను ఏకరువు పెట్టారు. పులివెందుల మున్సిపాలిటీ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడుగంటిందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి నారాయణను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కోరారు. మునిసిపాలిటీలో అనేక ప్రాంతాలలో సరియైన



డ్రైనేజీ, సిమెంటు రోడ్లు, త్రాగునీటి సరఫరా సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2019 - 2024 మధ్య కాలంలో ఆ నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నా సరియైన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నిధులు మంజూరు చేసినా పనులు చేయడంలో యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అనేక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. కొన్ని ప్రారంభం కూడా కాలేదన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి అత్యవసరంగా ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలని కోరారు.

# వ్యవసాయానికి యాంత్రీకరణ తోడైతే అద్భుతాలు

◆ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ
◆సబ్సిడీపై పంట కోత యంత్రాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రాప్తాడు (చైతన్యరథం): వ్యవసాయానికి యాంత్రీకరణ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన రైతు శివశంకర్‌కి సోమవారం సబ్సిడీతో పంట కోత యంత్రాన్ని ఆమె అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు దరఖాస్తు చేసుకోగా.. సబ్సిడీతో మంజూరు చేసింది. యంత్రం విలువ 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2 లక్షల రూపాయలు సబ్సిడీ ఇవ్వగా... మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించారు. యంత్రాన్ని అందుకున్న రైతు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత



మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రంగా ఉందని.. దీని వలన రైతులపై అదనపు భారం పడుతోందన్నారు. కొన్ని సార్లు సకాలంలో పనులు కూడా జరగడం లేదన్నారు. అందుకే యంత్రాల ద్వారా ఇలా పంట కోతలు చేస్తే సమయం ఆదా అవుతుందని, పని సులువు అవుతుందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

# ఇక డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ ధర్మవరంలోనే..

◆ఆర్టీఓ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్
◆ప్రజలంతా సద్వినియోగం చేసుకోండి: పరిటాల శ్రీరామ్ సూచన

ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం ప్రాంత ప్రజలు డ్రైవింగ్ లైసెన్స్ కావాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడేవారని.. ఇక నుంచి వారికి ఆ సమస్య ఉండదని తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని మంత్రి సత్యకుమార్, జనసేన ఇన్‌ఛార్జి చిలకం మధుసూదన్‌రెడ్డి, పరిటాల శ్రీరామ్ కలిసి ప్రారంభించారు. అనంతరం కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన అన్ని అంశాలను వారు పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరామన్నారు. మంత్రి సత్యకుమార్, రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ధర్మవరంలో ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటైందన్నారు. వారికి ప్రత్యేకంగా ధర్మవరం ప్రజల తరుఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మెరుగైన, సత్వర సేవలు అందించాలని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు. ఆర్టీఓ కార్యాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణీకులతో వెళ్లరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కొత్త ఆర్టీఓ కార్యాలయం అందుబాటులోకి రావడంతో నియోజకవర్గంలోని ధర్మవరం పట్టణం, గ్రామీణ మండలం, బత్తలపల్లె, తాడిమర్రి మండలాలతో పాటు రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు, కనగానపల్లె, రామగిరి, చెన్నేకొత్తపల్లె మండలాల ప్రజలకు రిజిస్ట్రేషన్, లైసెన్సు, ఎల్ఆర్, పర్మిట్, ఫిట్నెస్ సర్టిఫికెట్ వంటి రవాణా, వాహన




సేవలు మరింత దగ్గర కానున్నాయన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో ప్రారంభమైన ఆర్టీవో ఆఫీస్‌కు త్వరలో సొంత భవనం అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు నరకం చూశారని.. ఇప్పుడు దానికి కూడా విముక్తి కల్పించేలా కూటమి ప్రభుత్వం రోడ్ల మరమ్మతులు చేయిస్తోందని శ్రీరామ్ తెలిపారు.

### వర్మీ కంపోస్టు యార్డు ప్రారంభం

గత ఐదేళ్లలో చెత్త పనులు చేస్తూ.. చెత్తను మాత్రమే మిగిల్చిన వైసీపీ ప్రభుత్వ పాలన పోయి.. మంచి చేసే ప్రభుత్వం వచ్చిందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని డంపింగ్ యార్డ్ వద్ద నూతనంగా నిర్మించిన వర్మీ కంపోస్టు యూనిట్‌ను ఆయన మంత్రి సత్యకుమార్ యాదవ్, జనసేన ఇంచార్జి చిలకం మధుసూదన్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. అలాగే తడి, పొడి చెత్తను వేరు చేసే యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణం రోజు రోజుకీ విస్తరిస్తోందని.. దీని వలన చెత్త కూడా అదే స్థాయిలో వస్తోందన్నారు. దీనిని డంపింగ్ యార్డుకు చేర్చడం.. అది పేరుకపోవడం ఇప్పటికే చాలాచోట్ల ఇబ్బందిగా మారిందన్నారు. ఇలాంటి సమయంలో మంత్రి సత్యకుమార్ ఈ వర్మీ కంపోస్టు యూనిట్‌ను తీసుకుని రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ధర్మవరం పట్టణం నుంచి వస్తున్న చెత్తలో తడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మారుస్తారన్నారు. దీని నుంచి మంచి ఎరువు వస్తుందని.. ఇది పొలాలకు వేస్తే మంచి దిగుబడులు వస్తాయన్నారు. వర్మీ కంపోస్టు ద్వారా వచ్చే ఎరువుకు డిమాండ్ కూడా ఉందన్నారు. రైతులు ఇలాంటి ఎరువులు వాడి.. కొత్తగా వ్యవసాయంలో వచ్చే వారికి మంచి సూచనలు చేయాలన్నారు. ఈ వర్మీ కంపోస్టు యూనిట్ వల్ల ప్రజలకు చెత్త సమస్య లేకుండా చేయడంతో పాటు మున్సిపాల్టీకి అదనంగా ఆదాయం వస్తుందన్నారు. గతంలో పాలకులు ఇలా ఆలోచించి ఉంటే పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేదని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

### పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

కూటమి ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగిస్తోందని.. అందుకే ఇతర పార్టీల నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండల పరిధిలోని ఉప్పునేసినపల్లి పంచాయతీలోని గరుడంపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన వార్డు మెంబర్ సాకే నాగరాజు, నరసింహులుతో పాటు 15 కుటుంబాల వారు పరిటాల శ్రీరామ్ సమక్షంలో సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నాయకుల్ని శ్రీరామ్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో ఉన్నన్ని రోజులు తమకు ఎలాంటి గుర్తింపు లేదని నాయకులన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మంచి జరుగుతోందన్న కారణంతోనే పార్టీలో చేరామన్నారు. శ్రీరామ్ నాయకత్వంలో టీడీపీ మరింత బలపడుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో కనీసం ఆ పార్టీ నాయకులకు కూడా స్వేచ్ఛలేకుండా పోయిందన్నారు. కేవలం ఎమ్మెల్యేలు, వారి అనుచరులే బాగుపడ్డారన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చాక.. ఇక్కడ నాయకులకు, కార్యకర్తలకు ఇస్తున్న గుర్తింపు చూసి ఇతర పార్టీల వారు టీడీపీలోకి వస్తున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.